TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 112 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మార్చి 23, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# మాఫియాలను పోషిస్తున్న వైసీపీ





● నిజం గెలవాలి పరామర్శలో భువనేశ్వరి

కడప, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):

వైసీపీ ప్రభుత్వం మాఫియా ముఠాలను పెంచి పోషిస్తుందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా కడప జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో భువనేశ్వరి పర్యటిస్తున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపం చెందిన మరణించిన వారి కుటుంబాలను ఆమె పరామర్శిస్తున్నారు. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తూ ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో పర్యటించిన ఆమె పలువురు కార్యకర్తల కుటుంబాలను కలిశారు. శుక్రవారం నాడు కలసపాడు మండలం బ్రాహ్మణపల్లెలో వెంకటయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... నాడు చంద్రబాబు జనం మరచి పోలేని అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. నేడు జగన్ పాలనలో గంజాయి, ఇసుక , కల్తీమద్యం, మాఫియాలతో పాటు భూకబ్జాలకు అడ్డగా రాష్ట్రం మారిందని మండిపడ్డారు. ప్రస్తుతం తప్పడు పనుల్లో ఏపీ నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. చంద్రబాబు అమలు చేసిన మంచి పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. జగన్, ఆయన అనుచరులకు పనికి వచ్చే పథకాలను ఇప్పుడు అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

## దేశసేవకే నా జీవితం అంకితం

**కోర్టుకు వెలుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య**

న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):



ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రివాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజ్రివాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు. అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం దిల్లీలోని కేజ్రివాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రో÷-డడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## దుమారం రేపుతున్న విశాఖ డ్రగ్స్

- పరస్పర విమర్శలతో రాజకీయ కాక
- వైసిపి,టిడిపి నేతల మధ్య మాటల యుద్ధం

3

## డ్రగ్ రాకెట్‌లో చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి

- టిడిపి నేతలకు కూడా భాగస్వామ్యం
- వారి పాత్రపై చర్య తీసుకోవాలి
- ఇసిని కలిసి ఫిర్యాదు చేసిన పేర్ని నాని

5

## భూటాన్ చేరుకున్న ప్రధాని మోడీ




● రెండ్రోజులు పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ వెళ్లారు. గురువారమే పీఎం మోదీ భూటాన్ వెళ్లాల్సి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది. పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు. భారత్-భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో తాను ఈ పర్యటనకు వెళ్తున్నట్లు మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు. భూటాన్ రాజు మెజెస్టి, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు ట్వీట్ లో పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్లకు ముందు భూటాన్ పర్యటనను ప్రధాని మోదీ తన చివరి విదేశీ పర్యటనగా భావిస్తున్నారు. ద్వైపాక్షిక అంశాలపై ముఖ్యంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం అనుకూలమైన భాగస్వామ్యాన్ని అందించడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఆంధ్రప్రదేశ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్

- ఇది ఓ వందకోట్ల వ్యవహారం మాత్రమే కాదు
- ఇందులో 600కోట్ల వరకు చేతులు మారాయి
- ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే
- కవితతో నేరుగా మాట్లాడినట్టు ఇడి అధికారుల వెల్లడి
- కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన ఇడి

**న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగిం చిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు. అవి నాలుగు హవాలా మార్గాల నుంచి వచ్చాయని ఈడీ తరఫు న్యాయవాదులు వాదించారు. అయితే ఇడి వాదనలను కేజ్రీవాల్ అడ్వకేట్ మను సింఘ్వి తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని కేసులో అరెస్ట్ చేశారని అన్నారు. ఆధారాలు ఉంటే కస్టడీ ఎందుకని ప్రశ్నించారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఢిల్లీలో ఉత్కంఠ

**ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దు**

**న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

దిల్లీ మద్యం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కావడంతో దేశ రాజధానిలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం దిల్లీ అసెంబ్లీ విడుదల చేసిన బులెటిన్‌లో సభను రద్దు చేయాలని స్పీకర్ ఆదేశించారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు సభ తదుపరి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. సీఎం అరెస్ట్ కారణంగా దిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దయ్యాయి. మార్చి 16న దిల్లీ అసెంబ్లీలో మందుల కొరత, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని మార్చి 22న జరిగే తదుపరి సమావేశంలో నివేదికను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్‌ను సభ ఆదేశించింది. సీఎం అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నేతలు, మద్దతుదారులు డీడీయూ మార్గ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మధ్యంతర రక్షణ కోసం కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో విచారణకు ఈడీ సిద్ధమైంది. సుదీర్ఘ విచారణ అనంతరం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించి అత్యవసర విచారణను కోరారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ. అతి తక్కువ సమయంలోనే దేశ రాజధాని దిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పంజాబ్ లోనూ పాగా వేసింది. అంతే కాదండోయ్.. జాతీయ పార్టీ హోదానూ కైవసం చేసుకుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోవడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన పెండెం రామానంద్





**నర్సంపేట, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్) :**

నర్సంపేట పట్టణం సర్వాపురంలో ఎస్ పీ ఎల్ సీజన్-2 ఆధ్వర్యంలో నర్సంపేట-చంద్రుగొండ గ్రామాల మధ్య శుక్రవారం జరుగుతున్న క్రికెట్ పోటీలకు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించి టీం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం సర్వాపురం క్రికెట్ టీం సభ్యులకు టీషర్ట్స్ అందించిన పెండెం రామానంద్ ,క్రికెట్ పోటీలను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ శాలువాతో సత్కరించి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు అశోక్, పున్నం నరసింహారెడ్డి,ధోని చేరాలు, ఎర్రబెల్లి సందీప్, కొప్పు గాంధీ, ఈదుల రమేష్, ఎడ్ల రాజేష్ పాల్గొన్నారు.ఎస్ పీ ఎల్ సీజన్-2 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ యువత చేతిలోనే ఉందని యువత సన్మార్గంలో నడవాలని కోరారు, చెడు వ్యాసనాలకు బానిస కాకుండా యువత శారీరకంగా మానసికంగా దృడంగా ఉండడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కోల చరణ్ రాజ్, బిట్ల మనోహర్, అప్పాల శ్రీకాంత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, కొప్పు మహేష్, లాక్క విక్రమ్, పరికిరాల సాయి విక్రమ్, ఈదుల శీను, ఎడ్ల మధు, మైదం రాకేష్, మేడం కుమార్, పున్నం రాజు, సాకేత్, ప్రశాంత్, కుమార్, అనిల్, సాగర్, వరుణ్, రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటిద్దాం

- దోమలు,మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారిద్దాం
- జిల్లా ఇన్చార్జి అధికారి జి. శ్రీనివాస్

**పెబ్బేరు, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**

పెబ్బేరు మండలం పరిధిలోని యపార్ల గ్రామములో (అంటి లార్వా )టీమ్ సభ్యులతో గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటి ముందర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు పాత టైర్లు, సిమెంట్ ట్యాంకులు, డ్రమ్ములలో, ఎయిర్ కూలర్ లో నీళ్లు ఎక్కువ రోజులు నిలువకుండా ఉండకూడదు ఎందుకంటే వాటిలో దోమలు వాలి వాటిలో గుడ్లు పెడతాయి అలా పెట్టిన గుడ్లు దోమలుగా తయారై మనకు పగలు, రాత్రి వేలలో కుట్టే అవకాశం ఉంది, అలా కుట్టిన చో మనకు మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వ్యాధులు వస్తాయి. ప్రతిరోజు సాయంకాలం సమయంలో వేపాకు పొగ మరియు రాత్రిపూట దోమతెరలు వాడి దోమల బారి నుండి రక్షించుకోవాలని గ్రామ ప్రజలకు జిల్లా ఇన్చార్జి మలేరియా అధికారి జి.శ్రీనివాస్ తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శివారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు గంధము రాజు, శ్రీనివాసులు, ఏఎన్ఎం సరోజమ్మ, ఆశ కార్యకర్త లు సుమిత్ర, శాంతా కుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి నాలుగో విడత జాబితా విడుదల

**తమిలనాడు విరుధు నగర్ నుంచి నటి రాధిక పోటీ**

**న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడ్ పెంచింది. తమ పార్టీ అభ్యర్థులను వరుసగా ప్రకటిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా 275 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ.. ఇప్పుడు నాలుగో విడత అభ్యర్థులను ప్రకటించింది. నాలుగో విడతలో 15 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో ముఖ్య నేతలతో పాటు.. ఊహించని వ్యక్తులకు కూడా టిక్కెట్ దక్కింది. తమిళనాడులో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్‌కు బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చింది. విరుధునగర్ నుంచి ఆమె ఎంపీగా ఎన్నికల బరిలో నిలవనున్నారు.

1. పుదుచ్చేరి - ఏ. నమశివాయం
2. తిరువల్లూర్(ఎస్సీ) - పోన్ వి బాలగణపతి
3. చెన్నై నార్త్ - ఆర్.సి పాల్ కనగరాజ్
4. నమక్కల్ - కే.పీ. రామలింగం
5. తిరుప్పూర్ - ఏ.పీ మురుగనందం
6. పొల్లాచి - కే. వసంతరాజన్
7. కరుర్ - వి.వి సెంథిల్‌నాథన్
8. చిదంబరం (ఎస్సీ) - పి. కాత్యాయిని
9. నాగపట్టినమ్ - ఎస్.జి.ఎం రమేష్
10. తంజావూర్ - ఎం. మురుగనందం
11. శివగంగ - దేవనాథన్ యాదవ్
12. మదురై - ప్రొఫెసర్ రామ శ్రీనివాసన్
13. విరుధునగర్ - రాధికా శరత్ కుమార్
14. టెన్‌కాశి (ఎస్సీ) - బి. జాన్ పాండియన్
15. తిరువన్నమలై - ఏ. అశ్వద్ధామన్

## అరెస్ట్‌పై సుప్రీంలో కేజ్రీవాల్ కేసు ఉపసంహరణ

**న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**


దిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలును ఉపసంహరించుకున్నారు. మనీలాండరింగ్ విచారణకు సంబంధించి కేజ్రీవాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ప్రత్యేక సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ విచారణ.. ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని సీఎం తరఫు న్యాయవాదులు అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. అందువల్ల పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు. మరోవైపు కేజ్రీవాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. సీఎం కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. వారిని గృహనిర్బంధంలో ఉంచారని, ఏ చట్టం ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ రాజకీయాలలో అరెస్టులు జరిగాయని.. కానీ ఇలా ఎన్నడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిట్టింగ్ సీఎంను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ఇదే తొలిసారి. జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. దేశ చరిత్రలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత సీఎం అరెస్టు అవడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు బీజేపీ రాజకీయ కుట్ర. జెడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న కేజ్రీవాల్‌కు భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం.'

## భోజ్‌శాలపై మసీదు నిర్మాణంపై ఫిర్యాదులు

**భోపాల్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా జ్ఞానవాపి మసీదు అంశం ఎంతటి వివాదాస్పద అంశంగా మారింది. అక్కడ హిందువులు పరమ పవిత్రంగా భావిస్తున్న కాశీ విశ్వనాథ్ ఆలయంపై జ్ఞానవాపి మసీదును నిర్మించారనడానికి చారిత్రక ఆనవాళ్లు ఉన్నాయి.ఈ అంశంపై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం నేలమాళిగలోని హిందూ ఆలయంలో పూజలకు అనుమతించింది. ఈ క్రమంలో మధ్యప్రదేశ్‌లోని గిరిజనుల ప్రాబల్యం అధికంగా ఉన్న థార్ జిల్లాలోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయంపై కమల్ మౌలా మసీదు నిర్మించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై స్పందించిన భారత పురావస్తు శాఖ సర్వేకు ఉపక్రమించింది. శుక్రవారం తెల్లవారుజామున సర్వే బృందం ఘటనా స్థలానికి చేరుకుంది. మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఈ చర్యలు చేపట్టింది. మధ్యప్రదేశ్‌లోని థార్ జిల్లాలో ఉన్న భోజ్‌శాలలో ఆర్కియాలజికల్ సర్వే చేపట్టాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ మార్చి 11న ఆదేశాలు ఇచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జ్ఞానవాపి తరహాలో నిర్వహించే ఈ సర్వే నివేదికను 6 వారాల్లోగా కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. భోజ్‌శాలలో హిందువుల పూజలు, ముస్లింలు నమాజ్ చేస్తుంటారు. ఈ ఆలయంగా భావిస్తున్న మసీదులోకి ఎంట్రీ టిక్కెట్ కేవలం ఒక్క రూపాయి ఉన్నప్పటికీ పూజలు, నమాజ్ చేసేందుకు ఉచిత సౌలభ్యం కల్పించారు. ఈ విషయమై హిందూ ఫ్రంట్ ఫర్ జస్టిస్ ఇండోర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హిందూ తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ వాదనలు వినిపిస్తూ భోజ్‌శాల సర్వే ఇరుపక్షాల సమక్షంలో జరుగుతుందని చెప్పారు. తద్వారా వాస్తవాలు తెలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 29 న వాయిదా వేశారు.

# నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి



**డాక్టర్ బైరెడ్డి శబరి,**
ఎంబీబీఎస్/ఎండీ

**వయస్సు :** 39 సంవత్సరాలు

**భర్త :** డాక్టర్ పి. శివచరణ్ రెడ్డి, నెల్లూరు సర్జికల్, గ్యాస్ట్రో ఎంట్రాలాజిస్ట్ యశోద ఆసుపత్రి, గచ్చిబౌలి, హైదరాబాద్

**తండ్రి :** బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత

**తల్లి :** బైరెడ్డి భారతి





**రాజకీయ వారసత్వం..**

నందికొట్కూరుకు కాంగ్రెస్ పార్టీగా 1978, 1983, 1989, మూడు సార్లు ఎమ్మెల్యే గా, ఒక సారి ఎమ్మెల్సీగా, 1983లో ఇండిపెండెంట్ (స్వతంత్ర) అభ్యర్థిగా పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే చరిత్ర సృష్టించిన, మాజీ మంత్రిగా పనిచేసిన బైరెడ్డి శేషశయనారెడ్డి మనుమరాలే బైరెడ్డి శబరి. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1962 నుంచి 1970 వరకు అసెంబ్లీ స్పీకర్‌గా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన బనగానపల్లె అప్పటి ఎమ్మెల్యే బి.వి.సుబ్బారెడ్డి కుమారుడు 1983 లో అప్పటి ఎమ్మెల్యే బి.నరసింహారెడ్డి కుమార్తె బైరెడ్డి భారతి.. కూతురే బైరెడ్డి శబరి. తల్లి బైరెడ్డి భారతీ ఎంఎస్ సి ఫుడ్ టెక్నాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు, ఎంబీఏ చేసి రెండు పీజీ పట్టాలు అందుకొని పట్టభద్రులుగా నిలిచారు.

**రాయలసీమ ముద్దు బిడ్డగా..**

తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నందికొట్కూరు అసెంబ్లీకి 1994,1999 రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఆనాడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి నేటికీ గ్రామాల్లో కనపడుతున్నాయి. అలాగే రాయలసీమ యూత్ సర్వీస్ సొసైటీ, రాయలసీమ పరిరక్షణ సమితి, రాయలసీమ స్టీరింగ్ కమిటీ స్థాపించి రాయలసీమకు నీళ్ళు, నిధులు, నియామకాల కోసం రాయలసీమలోని 8 జిల్లాల్లో రాజీలేని ఉద్యమం గల్లీ నుంచి ఢిల్లీ వరకు చేసి రాయలసీమ లోని కరువు, వలసలు, నిరుద్యోగ, వెనుకబాటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి రాయలసీమ ఉద్యమబిడ్డగా నిలిచారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు గా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పనిచేసారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు రాయలసీమలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన యువ నాయకుడు, ఎన్టీఆర్‌కు బైరెడ్డి వీరాభిమానిగానే కొనసాగుతున్నారు.

**బైరెడ్డి శబరి సేవా కార్యక్రమాలు..**

కర్నూలు, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని చెంచు, దళిత కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి, ఉచితంగా మందులు అందిస్తున్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమం చేస్తూ నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేసారు. ఇటీవల బీజేపీ కి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిలు తెలుగుదేశం పార్టీలో చేరారు. డాక్టర్ బైరెడ్డి శబరి సేవా కార్యక్రమాలు, ఆమె రాజకీయ కుటుంబ నేపథ్యాన్ని గుర్తించి టీడీపీ అధినేత చంద్రబాబు నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.

# దుమారం రేపుతున్న విశాఖ డ్రగ్స్

**అమరావతి, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

బ్రెజిల్ నుంచి విశాఖపట్నం వస్తున్న కంటెయినర్‌లో 25 వేల కిలోల ఈస్ట్‌తో పాటు డ్రగ్స్ పట్టుబడటం ఇప్పుడు రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ విషయంలో అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇది మీదంటే మీదని పరస్పర విమర్శలు చేస్తున్నారు. ఇది ఖచ్చితంగా వైసిపి వ్యవహారంగా చంద్ర బాబు, లోకేశ్, పట్టాభి తదితరులు విమర్శలు గుప్పించారు. దీనిపై పై మాజీ మంత్రి పేర్నినాని స్పందించారు. సీబీఐ నోరు విప్పక ముందే చంద్రబాబు, టీడీపీ, వైసీపీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. విదేశాల నుంచి డ్రగ్స్ తెచ్చి అమ్ముతున్న వాళ్లంతా.. టీడీపీ బంధువులే అంటూ వ్యాఖ్యలు చేశారు. వదినకు, మరిదికి చుట్టాలే.. బీరకాయ పీచు సంబంధాలే అంటూ ఎద్దేవా చేశారు. డ్రగ్స్ రవాణ వెనుక చంద్రబాబు చుట్టాలు ఉంటూనే జగన్ మీద విషం చిమ్ముతున్నారన్నారు. బ్రాందీ పంచే స్థాయిని దాటి డ్రగ్స్ పంచే స్థాయికి చంద్రబాబు, లోకేష్ దిగజారారా అనే అను మానం కలుగుతోందన్నారు. చంద్రబాబు సావాసాలన్నీ దొంగలతోనే అంటూ వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారిన వాడు కాబట్టి.. డ్రగ్స్ రవాణపై లోతైన విచారణ చేపట్టాలని అన్నారు. అయితే గంజాయి నుంచి ఇతర డ్రగ్స్ వరకు అన్ని వ్యాపారాల్లో వైసీపీ లీడర్లు పండిపోయారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పుడు దొరికిన కంటైనర్ కూడా వారిదేనంటోంది. బ్రెజిల్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి వ్యాపారం చేస్తున్నారని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని ఇప్పుడు దొంగలు దొరికారని లోకేష్ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో లోకేష్ ఏమన్నారంటే..'ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ ముఠా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఇక ఎలాగూ అధికారంలోకి రావడం అసాధ్యమని తెలిపోవడంతో ఆఖరి గడియల్లో వైసిపి చీకటి మాఫియాలు జాక్ పాట్‌లు కొట్టే పనిలో నిమగ్నమ య్యా యి. విశాఖ తీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్త నన్ను కలవరానికి గురిచేసింది. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే జె-గ్యాంగ్ ఎంత బరిత ెగిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరు పాళ్లు తాడేపల్లి ప్యాలెస్. గతంలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి బినామీకి చెందిన ఓ డబ్బా కంపెనీ పేరుతో వచ్చిన 21వేల కోట్ల విలువైన డ్రగ్స్ ను ముంద్రా పోర్టులో స్వాధీనం చేసుకోగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు. చంద్రబాబు స్పందిస్తూ... విశాఖ పోర్టులో 25000 కిలోల డ్రగ్స్‌ని సీబీఐ స్వాధీనం చేసుకుందని తెలిసి షాక్‌కి గురయ్యాను. వారికి ఎపి పోలీసులు, పోర్ట్ ఉద్యోగులు సహకరించక పోవడం ఆశ్చర్యం కలిగించింది. వారి పాత్రను స్పష్టం చేస్తోంది. ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ ఏపికి చేరడం చాలా అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల టైంలో డ్రగ్స్‌తో ఏం చేస్తారో?. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ క్యాపిటల్‌గా మారిపోయిందని, యువత భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడుతుందనే నా భయాన్ని ఇది ధృవీకరిస్తోంది. ఈ విపత్తుకు కారణమైన వారిని పట్టుకుని శిక్షించాల్సిన సమయం ఆసన్నమైందని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కూడా స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం చివరకు మాదక ద్రవ్యాలకు అడ్డాగా మార్చేసింది. ఎక్కడ గంజాయి పట్టుబడ్డా మూలాలు మన రాష్ట్రంలోనే ఉండటం సిగ్గ అనిపించేది. ఈ అప్రదిష్టను మోస్తున్న తరుణంలో విశాఖ పోర్టులో 25వేల కిలోల డ్రగ్స్ దొరికాయి అనే వార్త ఆందోళన కలిగిస్తుంది. భారీ ఎత్తున మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకోవడం వెనక ఎవరు ఉన్నారో వెంటనే వెలికి తీయాలన్నారు. గుజరాత్ రాష్ట్రంలో డ్రగ్స్ దొరికినప్పుడు కూడా మూలాలు విజయవాడలోని ఆషి ట్రేడర్స్ పేరు మీద తేలాయి. ఆ సంస్థ వెనక ఉన్న పెద్దలు గురించి కూడా లోతుగా విచారించాలి. వైసీపీ సర్కార్ డ్రగ్స్‌కి రాజధానిగా మార్చింది అని ప్రధాన మంత్రి సమక్షంలోనే బొప్పూడి బహిరంగ సభలో కొద్ది రోజుల కిందటే చెప్పాను. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, గంజాయి ఎంతగా ఉన్నాయో, సరఫరా ఏ స్థాయిలో ఉన్నాయో అందరూ అర్థం చేసుకోవాలి. కేంద్ర నిఘా సంస్థలు డ్రగ్స్ రాకెట్ ను ఛేదించేందుకు చేపట్టిన ఆపరేషన్ గరుడను మరింత లోతుగా చేసి రాష్ట్రంలోని డ్రగ్స్ మాఫియాను కట్టడి చేయాలి. అంటూ ట్వీట్ చేశారు. ప్రతిపక్షాల విమర్శ లపై అధికార పక్షం కూడా అదే స్థాయిలో విరుచు కుపడుతోంది. వైసీపీ సోషల్ మీడియాలో ఈ ఆరోప ణలపై వివరణ ఇస్తూ డ్రగ్స్‌లో దొరికిన వారంతా టీడీపీ నేతలేనంటూ ప్రత్యారోపమలు చేస్తోంది. తెలుగు డ్రగ్స్ పార్టీ అంటూ సెటైర్లు వేస్తోంది. డ్రగ్స్‌లో వినిపిస్తున్న వారు టీడీపీ నేతలతో దిగిన ఫొటోలను షేర్ చేస్తున్నారు. 'టీడీపీ అంటే ఇన్నాళ్లు స్కాంలు చేస్తున్న తెలుగు దొంగల పార్టీ అనుకున్నాం..! కానీ.. తెలుగు డ్రగ్స్ పార్టీ అని నిన్న వైజాగ్‌లో డ్రగ్స్‌తో పట్టుబడగానే తేటతెల్లమైంది. ఇలా ఫొటోలతో సహా అడ్డంగా దొరికిపోయాక ఇంకేం బుకాయిస్తా.' అని వైసీపీ ట్వీట్ చేసింది.

# టిడిపిలోకి వలసలు

- కల్లూరు మండలంలో వైసీపీకి భారీ షాక్



**కల్లూరు/ పాణ్యం, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్) :**

కల్లూరు మండలం గోకులపాడు గ్రామానికి చెందిన వైసిపి ఎంపిటిసి లక్ష్మీదేవి మరియు ఆమె భర్త మాజీ సర్పంచ్ నాగరాజు తో పాటు 100 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో పాణ్యం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగౌరు చరిత రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వీరిని చరితమ్మ పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకులపాడు మాజీ సర్పంచ్ నాగరాజు,సురేష్ రెడ్డి,శివ, శెక్షావలి ఆర్టీసీ రమణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,రఘు రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మాజీ ప్రభుత్వ న్యాయవాది నాగముణి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ టిడిపి ఎంపీ అభ్యర్థిగా పంచలింగాల నాగరాజు

**వెల్దుర్తి మాదాసి కురువ సంఘం సంబరాలు..**



**వెల్దుర్తి, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మదాసి కురువ సామాజిక వర్గానికి చెందినటువంటి పంచలింగాల నాగరాజుకి కర్నూల్ టిడిపి పార్లమెంట్ టికెట్ ఇచ్చినందుకు వెల్దుర్తి మదాసి కురువ సంఘం అధ్యక్షుడు శివ, డాక్టర్ శ్రీనివాసులు, డ్రైవర్ రాముడు, గుడిసె కృష్ణ, గజ్జి జయన్న, గోపి, గురు స్వామి, గుజరి రామకృష్ణ, సుధాకర్, వాసు, ఎల్ల రాముడు, పురుషోత్తం, హరి, సతీష్ మరియు గూట్లో రఘురాం మరియు టిడిపి కార్యకర్తలు వెల్దుర్తి పాత బస్టాండ్ తెలుగు తల్లి విగ్రహం దగ్గర బాణసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ యం జ్యోతి

**రుద్రవరం, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**



రుద్రవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఈ రోజు నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ యం. జ్యోతి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ స్థానంలో డాక్టర్ జె.నవీన్ కుమార్ ఉండగా ఆయన ప్రస్తుతం కోవెలకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ యం. జ్యోతి మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్,బిజెపిలకు దిక్కులేదు

**హైదరాబాద్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్, బిజెపిలకు దిక్కులేక బిఆర్ఎస్ నేతలను రప్పించి టిక్కెట్లు ఇస్తున్నారని, బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీలోకి వెళ్లేవారిని వదిలిపెట్టేది లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ మారే నేతలు పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. పార్టీ మారిన నేతలని ప్రజలు చెప్పులతో కొడతారని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎంపీ అభ్యర్థులు లేక తమ పార్టీ నేతల వెంట పడుతున్నారని మండిపడ్డారు. కొందరు పిరికి పందలు పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. స్వలాభం కోసం రాజకీయాలను భ్రష్టు పట్టించిన నేతలు ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం శోచనీయమని అన్నారు. అక్రమాలు చేసిన వారు పార్టీ మారితే వారి అక్రమాలను బీఆర్ఎస్సే బయట పెడుతుందని హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు భరోసా కల్పించకుండా గత కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో అంచనాలు వేసి వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

**బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన**

**న్యూఢిల్లీ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ (ఐజూతి ఘాతిశిజీ) వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజీవ్రాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

## కాంగ్రెస్‌లో చేరికలు ముమ్మరం

**కండువా కప్పకున్న హస్తినాపురం కార్పోరేటర్**

**హైదరాబాద్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్‌లోకి వలసతు కొనసాగుతున్నాయి. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## ఆయుధాలను అప్పగించండి: సిపి

**హైదరాబాద్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉన్న వారు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో వాటిని స్వాధీనం చేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ముగిసే వరకు కొత్త ఆయుధ లైసెన్స్‌ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఆయుధాలను స్వాధీనం చేసుకుంటారు. తిరిగి వాటిని ఎన్నికలు ముగిసాక అప్పగిగస్తారు. ఈ సమయంలో కొత్త లైసెన్సులు జారీ చేయరు.

## పోలీస్ అధికారిపై ఫోక్సో కేసు

**రహస్యంగా విచారిస్తున్న పోలీసులు**

**వరంగల్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆ అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది. ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం, ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి బైరెడ్డి శబరిని కలిసిన టిడిపి నాయకులు

**డోన్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**



నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి బైరెడ్డి శబరి ని నంద్యాల జిల్లా ఎంపీ గా ఎన్నికైన శుభ సందర్భంగా కలిసి అభినందనలు తెలిపిన డోన్ నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు రాష్ట్ర కార్యదర్శులు నాగేశ్వరావు యాదవ్, వలసల రామకృష్ణ డోన్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు గండికోటి రామసుబ్బయ్య డోన్ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ రఫీ, క్లస్టర్ టు ఇంచార్జ్ మిద్దేపల్లి గోవిందు ఆవుల రామాంజనేయులు దామోదర్ నాయుడు కలచట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సి విజిల్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలి

**● జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

**కర్నూలు, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**

సి విజిల్ ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులనుఆదేశించారు. శుక్రవారం ఉదయం ఎన్నికల అంశాలపై ఆర్వో లు, మునిసిపల్ కమిషనర్ లు,తహాశీల్దార్లు, ఎంపిడిఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సి విజిల్ ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..క్షేత్ర స్థాయిలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి రావడంతో ఫిర్యాదుల పరిష్కారంలో బాధ్యతారహిత్యంగా ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు..కోడ్ ఉల్లంఘన కు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్వో లను ఆదేశించారు. సువిధ యాప్ పనిచేయని పక్షంలో నోడల్ అధికారుల నుండి ఫిజికల్ గా దరఖాస్తుకు తీసుకుని రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇచ్చే సమయంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం, దరఖాస్తుల డిస్పోజల్, ఎమ్‌సిసి ఉల్లంఘనల కేసులు తదితర అంశాలపై సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టెలికాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కోట్ల కుటుంబాన్ని ఆశీర్వదించండి ప్రజల సేవ చేస్తాం : కోట్ల



**బేతంచర్ల, మార్చి22 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కోట్ల కుటుంబం అండగా ఉంటుందని ఎవరు భయపడవద్దని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కూతురు కోట్ల చిత్ర అన్నారు.గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 7,13వ వార్డులలో ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరిస్తూ కోట్ల కుటుంబాన్ని ఆదరించి ఆశీర్వదించాలని విస్తృత ప్రచారం చేశారు. జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడి చంద్రబాబు పాలనకు స్వాగతం పలకాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు,తల్లికి వందనం,మొదలగు పథకాలు వర్తింపచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, కోట్ల గిరిధర్ రెడ్డి, మండల కన్వీనర్ యల్లా నాగయ్య,బీమేశ్వర్ రెడ్డి,సుబ్బారెడ్డి,గూటం శివ,కౌన్సిలర్ అంజి,మేకల నాగరాజు, రూబేను,మోహన్ గౌడ్, దస్తగిరి, ముళ్ళ,శేఖర్,మనోహర్ విజయ్, జనసేన నాయకులు చల్ల మద్దిలేటి,శ్రీ కంటి మధు,నాగరాజు,రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయండి : బుగ్గన అర్జున్ రెడ్డి




**డోన్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని 2వ వార్డు లో గడప గడపకు వెళ్ళి బుగ్గన చేసిన అభివృద్ధిని వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించి మరింత అభివృద్ధి చేసుకుందాము అని ప్రతి ఒక్కరినీ పేరు పేరున కోరాన బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తిని శివలక్ష్మి, కుల్లాయప్ప,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,నంద్యాల బిసి సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టీఈ దినేష్ గౌడ్,పట్టణ వార్డు కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**



డోన్ పట్టణంలో మధు ఫంక్షన్ హాల్ నందు జరిగిన ముకుంద ప్రియవెడ్స్ మురళీకృష్ణ వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోన్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.

# డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

**9కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం**

**సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు**

**హైదరాబాద్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపీడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.

## సమస్యల్ని వెంటనే పరిష్కరించండి




**డోన్, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా డోన్ పట్టణం లోని ఇందిరానగర్ 24వ వార్డ్‌లో డోన్ మున్సిపల్ కమిషనర్ జయరాం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జంగాల కాలనీలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, డ్రైనేజీ కాలువల్లోని చెత్తను తొలగించాలని, వీధిలైట్లు లేని కాలనీలకు తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం | మార్చి | 23 | 2024

జనరల్ న్యూస్

05

# ప్రపంచ వాతావరణ దినోత్సవం 2024

స్పాన్సర్: ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో
లక్ష్యాలు:

ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని ఏటా మార్చి 23న ఈ క్రింది ప్రయోజనాల కోసం నిర్వహిస్తారు:

1. సమాజం యొక్క భద్రత మరియు శ్రేయస్సుకు జాతీయ వాతావరణ మరియు జలసంబంధ సేవలు అందించే సహకారాన్ని గుర్తించడం.

2. 1950లో ఆ తేదీన ప్రపంచ వాతావరణ సంస్థ స్థాపనను గుర్తుంచుకోవడానికి.

ఆరంభం :

మొదటి ప్రపంచ వాతావరణ దినోత్సవం అధికారికంగా 23 మార్చి 1961న నిర్వహించబడింది.

చరిత్ర:

1873లో అంతర్జాతీయ వాతావరణ సంస్థ ఆస్ట్రియాలోని వియన్నాలో స్థాపించబడింది. వాతావరణ స్టేషన్ నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేయడం మరియు వాతావరణ సూచనలను మెరుగుపరచడం దీని లక్ష్యాలు.

23 మార్చి 1950న, అంతర్జాతీయ వాతావరణ సంస్థ పేరును ప్రపంచ వాతావరణ సంస్థగా మార్చారు–ఈ పేరు ఇప్పటికీ ఉపయోగించబడుతోంది. 1951లో, ఇది వాతావరణ శాస్త్రానికి ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీగా మారింది.

1961 నుండి, ప్రపంచ వాతావరణ సంస్థ స్థాపనకు గుర్తుగా మార్చి 23న ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని మనం ఎందుకు గుర్తించాలి?

ప్రపంచ వాతావరణ సంస్థ సేకరించిన డేటా లేకుండా, ఖచ్చితమైన రోజువారీ వాతావరణ అంచనాలు అసాధ్యం. ప్రజల భద్రత మరియు సంక్షేమానికి సహకరించడంలో డబ్ల్యూఎంవో కీలక పాత్ర పోషిస్తుంది. దీని పని ఆహార భద్రత, నీటి వనరులు మరియు రవాణాను అందిస్తుంది. వాతావరణ సంబంధ డేటా వాతావరణ నష్టాన్ని ట్రాక్ చేయడం, మన రోజులను ప్లాన్ చేయడం మరియు ప్రకృతి వైపరీత్యాల గురించి హెచ్చరించడంలో మాకు సహాయపడుతుంది. డబ్ల్యూఎంవో కారణంగా, ప్రజలు ఖాళీ చేయడానికి లేదా అవసరమైన తుఫాను సన్నాహాలు చేయడానికి తగినంత




సమయంతో మేము భారీ తుఫానులను అంచనా వేయగలము.

ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని ఎలా పాటించాలి

తెలుసుకోండి, భాగస్వామ్యం చేయండి మరియు చర్య తీసుకోండి!

ప్రతి సంవత్సరం, ప్రపంచ వాతావరణ దినోత్సవం సమావేశాలు, సింపోజియాలు, బహుమతి ప్రదానోత్సవాలు, సెమినార్‌లు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు మరియు వాతావరణ నిపుణులు, కమ్యూనిటీ నాయకులు మరియు సాధారణ ప్రజల కోసం సోషల్ మీడియా ప్రచారాలు వంటి అనేక రకాల ఈవెంట్‌లను కలిగి ఉంటుంది. ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి చాలా దేశాలు ప్రత్యేకమైన పోస్టల్ స్టాంపులను విడుదల చేస్తాయి, ఇవి తరచుగా ఈవెంట్ యొక్క థీమ్‌ను ప్రతిబింబిస్తాయి లేదా వాతావరణ శాస్త్రంలో దేశం సాధించిన విజయాలను సూచిస్తాయి. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం అవగాహన పెంచడానికి మరియు వినూత్న చర్యలను ప్రోత్సహించడానికి ఒక నిర్దిష్ట థీమ్‌ను ప్రతిపాదిస్తుంది. ప్రపంచ వాతావరణ దినోత్సవం కోసం ఎంచుకున్న థీమ్‌లు సాధారణంగా సమయోచిత వాతావరణం, వాతావరణం లేదా నీటి సంబంధిత సమస్యలను ప్రతిబింబిస్తాయి.

ఈ సంవత్సరం థీమ్ :

2024 థీమ్: "అట్ ది ఫ్రంట్‌లైన్ ఆఫ్ క్లైమేట్ యాక్షన్."

ప్రపంచ వాతావరణ దినోత్సవం: ఆసక్తికరమైన విషయాలు

1. ప్రపంచ వాతావరణ దినోత్సవాన్ని మార్చి 23, 1961న ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూవో) స్థాపించింది. ఇది యునైటెడ్ నేషన్స్ యొక్క ఏజెన్సీ.

2. (డబ్లూఎంవో) మార్చి 23, 1950న ప్రపంచ వాతావరణ సంస్థ యొక్క కన్వెన్షన్ ద్వారా స్థాపించబడింది, ఇది అక్టోబర్ 11, 1947న సంతకం చేయబడింది మరియు మార్చి 23, 1950న ఆమోదించబడింది.

3. డబ్ల్యూఎంవో 1951లో ఇంటర్నేషనల్ మెటీరోలాజికల్ ఆర్గనైజేషన్ స్థానంలో వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాల నుండి వాతావరణానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడానికి అభివృద్ధి చేయబడిన మొట్టమొదటి ప్రపంచ సంస్థ.

4. ప్రపంచ వాతావరణ దినోత్సవానికి ముందు అధికారిక వేడుక మార్చి 16, 2023న స్విట్జర్లాండ్‌లోని జెనీవాలోని (డబ్ల్యూఎంవో) బిల్డింగ్‌లో జరిగింది.

5. 2024 డబ్ల్యూఎంవో యొక్క 151వ వార్షికోత్సవాన్ని సూచిస్తుంది.

6. ప్రపంచ వాతావరణ దినోత్సవం రోజున, డబ్ల్యూఎంవో గతంలో సాధించిన విజయాలు, వర్తమానంలో దాని పురోగతి మరియు భవిష్యత్తులో దాని సంభావ్య విధులను పరిశీలిస్తుంది.

7. డబ్ల్యూఎంవో 187 సభ్య దేశాలు మరియు 6 సభ్య ప్రాంతాలను కలిగి ఉంది, ప్రపంచవ్యాప్తంగా ఆరు ప్రాంతాలుగా విభజించబడింది.

8. డబ్ల్యూఎంవో అన్ని దేశాలకు వాతావరణం, వాతావరణం, జలసంబంధ విషయాలు మరియు ఇతర పర్యావరణ సంబంధిత సహాయంపై అధిక–నాణ్యత విశ్లేషణ మరియు సేవలకు సంబంధించి అంతర్జాతీయ సహకారాన్ని అందిస్తుంది.

9. వాతావరణ శాస్త్రం, శాస్త్రీయ పురోగతులు, వాతావరణ శాస్త్రం మరియు క్లైమాటాలజీ రంగాలలో యువ శాస్త్రవేత్తలు చేసిన కృషికి గణనీయమైన కృషి డబ్ల్యూఎంవో అవార్డుల క్రింద పతకంతో గుర్తింపు పొందింది. యువ ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తలు హైడ్రోమీటియోరాలజీని అభివృద్ధి చేయడం మరియు గణనీయమైన పురోగతిని సాధించడం కూడా డబ్ల్యూఎంవో అవార్డుల వేడుకలో గుర్తింపు పొందారు.

విషయ నిపుణులు..
MURAHARI PRASAD
LECTURER-IN-ENGLISH.

## ఉచిత మంచినీటి ట్యాంకర్ సౌకర్యం ప్రారంభించిన మహేంద్ర నాయుడు



**దేవనకొండ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండ మండల ప్రజలకు జిల్లా మారుమూలా నుండి వస్తూన్న అన్ని ప్రాంతాల ప్రజలకు ముందుగ ఉరుసు శుభాకాంక్షలు. దేవనకొండ ముగీతాత ఉరుసు సందర్భంగ దాహం తీర్చుడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో మండల కాంగ్రెస్ యువ నాయకులు పరమేష్ చేపట్టిన ఉచిత మంచి నీటి ట్యాంకర్ సౌకర్యం ను ప్రారంబించిన కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర నాయుడు. మంచి నీటి ట్యాంకర్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శ్రీనివాసులు,ఖాసీం,లక్ష్మన్న,భాష,కిరణ్,వంశీ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే నిర్వహించిన వైద్య సిబ్బంది



**దేవనకొండ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈ రోజు ఫ్రైడే డ్రైడే ను దేవనకొండ సచివాలయం–2లో పోస్టు ఆఫీసు వీది మరియు సర్పంచ్ వీదిలో నిర్వహించినట్లు తెలిపారు. పారిశుద్ధ్యం చాలా ప్రాంతాల్లో లోపించినట్లు తెలిపారు. కాలువలు మురుగుతో బ్లాక్ అయి నీరు రోడ్డు మీద ప్రవహించే పరిస్థితి ఉంది. కావున గ్రామ పంచాయితీ సిబ్బంది వేంటనే స్పందించి కాలువలను శుభ్రం చేయాలని డాక్టరు కళ్యాణ్ కోరారు. ఈ విధంగా ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదము ఉందని మలేరియా సబ్ యూనిట్ అధికారి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఇందులో సూపర్వైజర్స్ రంగస్వామి శ్రీధర్ మరియు ఏఎన్ఎమ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా వర్కర్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## వనరులను రక్షించుకోవడం అందరి బాధ్యత

- సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు



**కర్నూలు, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రపంచ నీటి దినోత్సవాన్ని స్మరించుకుంటూ, మన జీవితంలో నీరు పోషించే కీలక పాత్రను గుర్తించి, ప్రస్తుత, భవిష్యత్తు తరాల కోసం దానిని రక్షించడానికి కట్టుబడి ఉందాం. కలిసి పని చేయడం ద్వారా, ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని పొందగలరు. మన నదులు, సరస్సులు, మహాసముద్రాలు కూడా జీవంతో వృద్ధి చెందగలవు అని ఈ రోజు 22-03-2024 న కర్నూల్ నగరంలోని స్థానిక జిల్లా కోర్టు న్యాయ సేవా సదన్ ప్రాంగణంలో ఇంకుడుగుంతను త్రవ్వి దాని ద్వారా భూగర్భజలాలను అభివృద్ధి చేయడానికి తీసుకోవలసిన అవశ్యకతను గురించి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు గారు తెలియజేశారు మరియు నీటి కాలుష్య నివారణ, సురక్షితమైన మరియు మంచి నీటి ఆవశ్యకత, భూగర్భజలాలతో సహా నీటి వనరులను రక్షించడం మరియు సంరక్షించే బాధ్యత కోసం ఈ కార్యక్రమమును నిర్వహించారు.

## ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- ఇందుకోసం జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి సృజన

**కర్నూలు, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):-**



సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను(పెయిడ్ న్యూస్) పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు గానీ వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలను ప్రసారం చేసెందుకు అనుమతి కోసం నిర్ణీత నమూనాలో 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానటువంటి రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ అనుమతి మంజూరు చేస్తుందన్నారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుండి అనుమతి పొంది ప్రకటన ప్రచురించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధృవీకరణ పొందాల్సి ఉంటుందన్నారు. అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ను సంబంధిత ప్రకటనపై సూచించాల్సి ఉంటుందన్నారు.. ఈ విషయాన్ని అన్ని ప్రసార మాధ్యమాలు గమనించాలని సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## డ్రగ్ రాకెట్‌లో చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి

- టిడిపి నేతలకు కూడా భాగస్వామ్యం
- వారి పాత్రపై చర్య తీసుకోవాలి
- ఇసిని కలిసి ఫిర్యాదు చేసిన పేర్ని నాని

**విజయవాడ, మార్చి 22 (పీపుల్స్ మోటివేషన్):**

వైజాగ్ డ్రగ్ రాకెట్‌లో చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి, టీడీపీ నేతల కుటుంబ సభ్యుల పాత్రపై విచారణ చేయాలని వైసిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను వైఎస్సార్‌సీపీ నేతలు కలిశారు. సీఈవోతో పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణ మూర్తి భేటీ అయ్యారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులను ప్రోత్సహించడానికి టీడీపీ నేతలు ఈ డ్రగ్స్‌ని తెప్పించే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చంద్రబాబు అవాస్తవాలతో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ట్వీట్‌పైన చర్యలు తీసుకోవాలని సీఈవోకి ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. లోతుగా విచారణ జరపాలని సీఈవోకు ఫిర్యాదు చేశామని.. విచారణ జరిపి వీటిని అరికట్టాలని కోరామని మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. విశాఖ సంఘటనతో భారతదేశం ఉలిక్కిపడింది. 25 వేల కిలోల మత్తు పదార్థాలను సీబీఐ పట్టుకుంది. ఆ డ్రగ్స్ లావాదేవీలు జరిపిన సంస్థలు ఎవరో తెలకుండానే చంద్రబాబు మా పార్టీ పై విషం చిమ్మాడు. సీబీఐ నోరు విప్పకుండానే చంద్రబాబు బయటకొచ్చాడు. చంద్రబాబు మరిది, వదినకి చుట్టాలే డ్రగ్స్ వ్యవహారంలో ఉన్నారు. చంద్రబాబు వదిన చుట్టాలు, పిల్లలే ఈ కంపెనీతో సంబంధాలు ఉన్నవాళ్లే. చంద్రబాబు ఓటు కోసం డ్రగ్స్ పంచేందుకు తెచ్చారేమో అన్న అనుమానం ఉంది. దీనిలో చంద్రబాబు, లోకేష్‌లపై విచారణ జరపాలని కోరాం అని పేర్ని నాని పేర్కొన్నారు. గతంలో ఐదేళ్ల కిందట సింగపూర్ మంత్రిని తెచ్చాడు. ఆ సింగపూర్ మంత్రి జైల్లో ఉన్నాడు. చంద్రబాబుకి ఇతర దేశాల్లోని మాఫియాలతో అంటకాగిన చరిత్ర ఉంది. చంద్రబాబు రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారిపోతాడు. ఓట్ల కోసం టీడీపీ డ్రగ్స్ పంచకుండా అడ్డుకోవాలని ఈసీని కోరాం. దీనిపై చర్యలు తీసుకుంటామని సీఈఓ చెప్పారు. చంద్రబాబు ట్వీట్‌పై కూడా ఫిర్యాదు చేసాం. తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఈసీ నిబంధనలు ఉన్నాయి. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. ప్రలోభ పెట్టేందుకు చెక్కులు పంచిపెట్టారు. దాని మీద ఏం చర్యలు తీసుకున్నారో కోరాం. దానిపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తామని అన్నారు. నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం అని పేర్ని నాని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దీపావళి రోజున ఇంట్లో ఈ 5 మొక్కలను నాటండి..



హిందూ మతంలో దీపావళి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున లక్ష్మీదేవితో పాటు గణేశుడిని పూజించే సంప్రదాయం ఉంది. లక్ష్మీ దేవికి స్వాగతం చెబుతూ దీపావళి పండగను జరుపుకోవడానికి ఇప్పటికే ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అటువంటి పరిస్థితిలో వాస్తు శాస్త్రంలో కొన్ని నియమాలు పేర్కొన్నారు. వీటిని పాటించడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళికి ముందు లేదా దీపావళి రోజున కొన్ని ప్రత్యేక మొక్కలను ఇంట్లో నాటవచ్చు. వీటిని ఇంట్లో పెట్టుకుంటే మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దీనితో పాటు సిరి సంపదలు, సానుకూల శక్తి పెరుగుదల ఉంటుంది. దీపావళి రోజున శుభప్రదంగా ఉండాలంటే ఏయే మొక్కలు నాటాలో తెలుసుకుందాం..లక్కీ ప్లాంట్: దీపావళి సందర్భంగా ఇంట్లో లక్కీ ప్లాంట్ ను పెంచుకోవచ్చు. ఇంట్లో ఈ మొక్కను నాటడం వల్ల అదృష్టం వస్తుంది. అంతేకాదు ప్రతి రంగంలో విజయం సొంతం అవుతుంది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఏర్పడితే తిరిగి ప్రారంభమవుతాయి. ఈ మొక్కను ఆగ్నేయ దిశలో ఉంచడం శుభప్రదంగా పరిగణించబడుతుంది.తులసి మొక్క: కార్తీక మాసంలో తులసి మొక్క అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. దీపావళి రోజున దీనిని నాటితే చాలా రెట్లు ఎక్కువ ఫలాలు వస్తాయి. ఇంట్లో పెట్టుకోవడం వలన పాజిటివ్ ఎనర్జీ వేగంగా పెరుగుతుంది. దీనితో పాటు లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి రంగంలో విజయాలు, సంపదలు పెరుగుతాయి.శంఖం పువ్వు: దీపావళి సందర్భంగా ఇంట్లో అపరాజిత లేదా శంఖం పువ్వు మొక్కను నాటవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ మొక్కను ఇంట్లో నాటడం ద్వారా లక్ష్మీదేవి చాలా సంతోషంగా ఉంటుంది. సిరి సంపదలు కలుగుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తూర్పు, ఉత్తరం, ఈశాన్య దిశలో అపరాజిత మొక్కను నాటడం శుభప్రదం. అంతేకాదు ప్రధాన ద్వారానికి కుడి వైపున ఉంచడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.జాడే మొక్క: వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళి రోజున సంపద, శ్రేయస్సు , ఆనందాన్ని ఇచ్చే ఈ మొక్కను నాటడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇంట్లోనే కాకుండా ఆఫీసులో కూడా జాడే మొక్కను పెంచుకోవడం శుభప్రదం. దీనివల్ల వ్యాపారంలో వృద్ధితోపాటు ఆర్థిక లాభం కూడా ఉంటుంది. మీరు దీన్ని మీ ఇంటిలోని తూర్పు దిశలో ఏర్పాటు చేసుకోవాలి.

# వివాహం జాప్యం ఈ గ్రహణ ప్రభావం కావొచ్చు..

వేద జ్యోతిషశాస్త్రంలో నవ గ్రహాల్లో రాహువు ఒకటి. ఈ రాహు గ్రహం వివాహంతో సహా జీవితంలోని వివిధ అంశాలపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన మలుపు.. ఈ వైవాహిక జీవితం శుభా అశుభాలను రాహువు నిర్ణయిస్తుంది. రాహువు ప్రభావంతో వైవాహిక జీవితానికి అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రంలో రాహు ప్రయాణం గురించి అవగాహన కోసం నిపుణులైన జ్యోతిష్కుడి సలహాలను తీసుకోవాలి.రాహువు ప్రభావాన్ని అర్థం చేసుకోవడం: వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలు అని పిలువబడే తొమ్మిది గ్రహాల్లో రాహువు ఒకటి. తరచుగా కోరికలు, భౌతికవాదం, జీవితంలోని అసాధారణ అంశాలతో ముడిపడి ఉంటుంది. వివాహం విషయంలో జాతకంలో రాహువు స్థానం మీ సంబంధాన్ని, వివాహ అవకాశాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అశుభ రాశులు: వివాహం ఆలస్యం: రాహువు చేసే అశుభ కార్యాల్లో ప్రధానమైంది వివాహం ఆలస్యం. రాహువు వివాహానికి సంబంధించిన ఏడవ ఇంటిని ప్రభావితం చేస్తే.. ఆ వ్యక్తులు భాగస్వామిని కనుగొనడంలో అడ్డంకులు, జాప్యాన్ని ఎదుర్కొంటారు.సాంప్రదాయేతర వివాహాలు: రాహువు ప్రభావం కులాంతర లేదా అంతరం మత సంబంధాల వంటి సాంప్రదాయేతర, అన్యదేశ వివాహాలకు దారి తీస్తుంది. కొన్ని సంస్కృతులలో రాహువు అశుభకరమైనదిగా పరిగణిస్తారు.వైవాహిక అసమ్మతి: ఎవరి జాతకంలో రాహువు కొన్ని స్థానాల్లో ఉండటం వల్ల వైవాహిక వైరుధ్యాలు, విభేదాలు, అస్థిరత, సంబంధంలో అపనమ్మకం ఏర్పడవచ్చు.అవిశ్వాసం: కొన్ని సందర్భాల్లో రాహువు శక్తి.. వ్యక్తుల వివాహ బంధంలో అవిశ్వాసం లేదా రహస్య ప్రవర్తనకు గురి చేస్తుంది. భార్యాభర్తల సంబంధాన్ని దెబ్బతీస్తుంది. వివాహంలో అశుభ రాహువు కారణాలు: వివాహంపై రాహువు అశుభ ప్రభావానికి అనేక అంశాలు దోహదం చేస్తాయి. కుజుడు లేదా శని వంటి గ్రహాలతో కలయిక, నిర్దిష్ట గృహాలలో రాహు ప్రయాణం, గత చర్యల నుండి కర్మ ప్రభావాలు, రాహువుతో కూడిన కాల సర్ప దోషం లేదా గ్రహణ దోషం వంటి దోషాలు. శుభప్రదం కోసం చేయాల్సిన పరిహారాలు.. ఎవరి వివాహంలోనైనా రాహువు పాత్ర గురించి లోతైన అవగాహన పొందడానికి.. నిపుణులైన జ్యోతిష్కుడిని సంప్రదించడం మంచిది. రాహువు ఏర్పరచే సవాళ్లను పరిష్కరించడానికి సరైన దిశ నిర్దేశం, పరిష్కారాలను అందించగలరు.




# ఇండియా బుక్ రికార్డుల్లో చోటు..?


సాదరణంగా ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే బాల్యంలో స్నేహితులతో ఆడుకోవడం.. అమ్మానాన్నల దగ్గర గారాబంగా ఉండడం చేస్తూ ఉంటారు చిన్న పిల్లలు. ఇక మనం కూడా బాల్యంలో ఇదే చేసి ఉంటాం. అందుకే బాల్యం అనేది ఎన్నో మధురానుభూతుల సమ్మేళనంగా కూడా మిగిలిపోతూ ఉంటుంది. మన బాల్యంలో చేసిన చిన్న చిన్న తుంటరి పనులు.. స్నేహితులతో చేసిన అల్లరి అని ఇక జీవితాంతం గుర్తుండిపోతూ ఉంటాయి అని చెప్పాలి.అందుకే ప్రతి ఒక్క మనిషికి కూడా బాల్యం అనేది ఎంతో ముఖ్యం. అయితే మీరు మీ బాల్యంలో ఏం చేశారు అంటే స్నేహితులతో ఆడుకోవడం అమ్మ నాన్నలకు చిరాకు వచ్చేలా అల్లరి చేయడం.. ఇలా చాలానే చేసాం అని చెప్తూ ఉంటారు. కానీ నేటి రోజుల్లో పిల్లలను రేపు పెద్దయ్యాక ఏం చేశారు అని అడిగితే మాత్రం.. ఆ రికార్డు బద్దలు కొట్టాం.. ఈ రికార్డు బద్దలు కొట్టాం అని చెబుతూ ఉంటారు. ఎందుకంటే నేటి రోజుల్లో పిల్లలు కాదు. చిచ్చర పిడుగుల్లా ఉన్నారు. అప్పుడప్పుడే బుడిబుడి అడుగులు వేస్తున్న వయసులో కూడా ఏకంగా రికార్డులు కొల్లగొడుతూ ఉండడం గమనార్హం. మొన్నటికి మొన్న ఒక ఆరు నెలల చిన్నారి ఇలా ఒక రికార్డు బద్దలు కొట్టగా ఇప్పుడు రెండేళ్ల చిన్నారి



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నా పేరు నమోదు చేసుకుంది. హైదరాబాద్ మోతీ నగర్ పార్థ సారథి నగర్ కు చెందిన సినీ కాస్ట్యూమ్ డిజైనర్ శ్రీను, లక్ష్మి నాగ సంతోషి దంపతుల కుమార్తె ధన్విత శ్రీ సాయి. చిన్నారి వయసు రెండేళ్లు. ప్రస్తుతం నర్సరీ చదువుతుంది. అయితే దేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను ఇట్టే చెబుతుంది. అంతేకాదు 40 శ్లోకాలను కూడా గుక్క తిప్పుకోకుండా అనర్గళంగా చెప్పేస్తుంది. దీంతో ఈ రెండేళ్ల చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది.

# జుట్టు రాలడాన్ని తక్షణమే ఆపేసి సూపర్..?

జుట్టు రాలడాన్ని నిరోధించడానికి కొబ్బరి పాల రెమిడీ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరి పాలతో హెయిర్ మసాజ్ ఇంకా షాంపూ తర్వాత కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం ఈజీగా ఆగిపోతుంది.మనం కొబ్బరి పాలను సాధారణంగా ఆహారంలో ఉపయోగిస్తాం. ఈ కొబ్బరి పాలు సహజమైన మాయిశ్చరైజర్. బలహీనమైన జుట్టుకు అవసరమైన పోషణను అందించడానికి కొబ్బరి పాలను ఉపయోగిస్తే చాలా మంచిది.పొడిబారడం, చివర్లు చీలిపోవడం, చుండ్రు సమస్య నుంచి బయటపడేందుకు కూడా కొబ్బరి పాలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇక మన జుట్టుకు కొబ్బరి పాలను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.మీ జుట్టు కనుక వేగంగా రాలిపోతుంటే, కొబ్బరి పాలలో కొంచెం కర్పూరాన్ని కలిపి దాన్ని పేస్ట్ లా చేయండి. ఈ కొబ్బరి పాలు, కర్పూరం పేస్ట్ ను హెయిర్ ఆయిల్ లాగా తలకు బాగా పట్టించండి. దాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసిన తర్వాత, కాసేపు మసాజ్ చేయండి. 1 నుండి 2 గంటల తర్వాత తేలికపాటి ఇంకా నాణ్యమైన షాంపూతో తలస్నానం చేయండి. మీ జుట్టు బాగా పొడిగా ఉంటే, షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కండీషనర్‌కు బదులుగా కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయండి. ఆ జుట్టు పొడిగా మారినప్పుడు జుట్టు రాలే సమస్య వస్తుంది. మీరు షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కొబ్బరి పాలను అప్లై చేయడం వల్ల జుట్టు పొడిబారకుండా %శ్రీ% మెరుపు పుంజుకుంటుంది.ఈ కొబ్బరి పాలను మీ జుట్టుకు కనీసం వారానికి రెండు సార్లు రాయండి. కొబ్బరి పాలను జుట్టుకు పట్టించి తేలికగా కాసేపు మసాజ్ చేయండి. కొబ్బరి పాలను మీ జుట్టుకు పట్టించి 1 గంట సేపు అలాగే ఉంచండి. ఆ తరువాత షాంపూ చేయటం మంచిది.ఇక నెరిసిన జుట్టు సమస్యకు కూడా కొబ్బరి పాలు అప్లై చేయటం వల్ల చాలా మేలు జరుగుతుంది. కొబ్బరి పాలను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు బాగా పట్టించాలి. ఉదయం పూట తలస్నానం చేసే ముందు కొబ్బరి నూనె, కొబ్బరి పాలు మిక్స్ చేసి మీ జుట్టుకు అప్లై చేసి కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టు నెరవడం ఈజీగా ఆగిపోతుంది.




# మంగు మచ్చలను పోగొట్టడానికి జాజికాయ..!

సాధారణంగా మొటిమలతో వచ్చిన మచ్చలు అయితే వారం పది రోజుల్లోగా క్రమంగా తగ్గుముఖం పడతాయి. కానీ మంగు మచ్చలుగా మాత్రం ఎటువంటి క్రీములు వాడినా,ఎంతటి చికిత్స చేసుకున్న అవి అసలు వదలవు.అంతేకాక అవి ఒకచోట మొదలయ్యి మొత్తం ముఖమంతా వ్యాపించి,మొఖాన్ని అందవిహీనంగా తయారు చేస్తాయి.అటువంటి వారి కోసం జాజికాయతో చేసే చిట్కా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అటువంటి జాజికాయతో ఎలా ఉపయోగించాలో,మంగు మచ్చలను ఎలా తరిమి కొట్టాలో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా మంగు మచ్చలు ముఖంపై సూర్యరశ్మి పడడంతో,అలర్జీ వచ్చి మంగు మచ్చలు వస్తాయి మరియు హార్మోనల్ ఇన్ బాలన్స్ వల్ల కూడా ఇవి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున ముందు నుంచే సున్నితమైన చర్మం కలవారు సూర్యరశ్మిలోకి అంటే ఎండలోకి వెళ్లేటప్పుడు సన్ స్క్రీన్ రాసుకోవడం,స్కార్ఫ్ కట్టుకోవడం లేదా గొడుగు క్యారీ చేయడం వంటివి చేయడం ఉత్తమం.మరియు హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ తో మంగు మచ్చలు వచ్చేటట్టు అయితే హార్మోనల్ ని సెట్ చేసుకోవడం కూడా మన బాధ్యతే. ఈ చిట్కా కోసం ముందుగా మంగు మచ్చలను పోగొట్టుకోవాలంటే ముఖంపై ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా రోజుకు రెండు నుంచి మూడుసార్లు మొహం బాగా కడుక్కోవాలి.ఆ తరువాత ఒక జాజికాయ తీసుకొని,అరుగురాయిపై తేనె వేసి జాజికాయను అరగదీయాలి.ఇలా అరగదీస్తున్నప్పుడే దానికి తోడుగా ఒక్కొక్క చుక్క రోజ్ వాటర్ వేస్తూ అరగదీసి,మంగు మచ్చలపై రాయాలి. ఇలా దానిని అరగంటసేపు ఆరనిచ్చిన తర్వాత గోరు వెచ్చని నీటితో మెల్లగా రుద్దుతూ శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.మరియు ఆయిల్ ఫ్రీగా ఉన్న మాయిశ్చరైజర్ కానీ,సన్ స్క్రీన్ కానీ రాయడం చాలా ఉత్తమం.ఇలా మీరు కూడా ఇటువంటి సమస్యతో బాధపడుతూ ఉంటే వెంటనే జాజికాయను తెచ్చి ఇలా చేసి చూడండి.మరియు వీటితో పాటు చర్మం డిహైడెడ్ గురికాకుండా తగినంత నీరు తీసుకోవడం,నీటి శాతం అధికంగా ఉన్న ఫ్రూట్స్ మరియు కూరగాయలు తినడం కూడా చాలా ముఖ్యం.



# పెదవులపై నలుపుదన్నాన్ని కొనితెచ్చే అలవాట్లు ఇవే..!

సాధారణంగా కొంతమందికి పెదవులు పుట్టుకతోనే నలుపుగా ఉంటాయి.కానీ కొంతమందికి మాత్రం ఉన్నప్పుడు భలే లేతగా,గులాబీ రంగులో ఉంటాయి. కానీ క్రమంగా వారు పెదవులను వారి అలవాట్లతోనే నలుపుకి మార్చుకుంటూ ఉంటారు.తరువాత ఆ నలుగుతనం పోగొట్టుకోలేక ఎన్నో రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడిన ఫలితం లేక తెగ ఇబ్బంది పడుతూ ఉంటారు.అసలు లేత గులాబీ రంగులో ఉన్న పెదాలను నలుపు రంగులోకి మార్చే అలవాట్లు ఏంటో మనము తెలుసుకుందామా..అధిక మెలనిన్ ఉత్పత్తి..సాధారణంగా మన శరీర రంగు మెల్లనిన్ ఉత్పత్తిపైనే ఆధారపడి ఉంటుంది.అలాంటి మెలనిన్ ఉత్పత్తిని పెంచే ఆహారపు అలవాట్లు కూడా పెదవులు నల్లగా అవ్వడానికి కారణమని చర్మ నిపుణులు చెబుతున్నారు.కావున విటమిన్ సి అధికంగా కల ఆహారాలు తినడంతో పెదవులను ఎర్రగా మార్చుకోవచ్చు. అధిక టీ,కాఫీలను త్రాగటం.. రోజూ అధికంగా టీలు,కాఫీలు తాగే వారి పెదవులు కూడా చాలా నల్లగా మారుతాయి.ఇందులో ఉన్న అధిక కెఫెన్ పెదవులను నల్లగా మార్చేందుకు దోహదపడతాయి. కావున వీలైనంతవరకు కాఫీ,టీలకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ధూమపానం.. ధూమపానం, మధ్యపానం వంటి చెడు అలవాట్లు గల వారికి కూడా పెదవులు నల్లగా మారుతూ ఉంటాయి.అందులోబీడీ, సిగరెట్లు ఉన్న పొగాకు వల్ల నల్లగా వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడడం చాలా ఉత్తమం. అందంగా ఉండాలని అదే పనిగా రకరకాల కెమికల్ ప్రొడక్ట్స్ వాడుతూ పదే పదే వాటిని తాకుతూ ఉండటం వల్ల,వారి పెదవులు మరింత అందంగా మారకపోగా, పెదవులు నల్లగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున అధిక కేరింగ్ కూడా చాలా సమస్యలను తెచ్చిపెడుతుంది.లోపల ఉన్న వ్యాధులు.. మన శరీరంలో ఉన్న కొన్ని రకాల వ్యాధులను పెదవులు రిఫ్లెక్ట్ చేస్తాయని చర్మ నిపుణులు చెబుతున్నారు. శరీరంలో అడ్రినల్ గ్రంధి సమస్యలు,మెలస్మ సమస్యలు,విటమిన్ లోపాల వల్ల కూడా పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి.వీటిని సరి చేసుకోవడం వల్ల పెదవులు తిరిగి వాటి రూపాన్ని మరియు రంగును పొందుతాయి.కావున సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అని చెక్ చేయించుకోవడం చాలా ఉత్తమం.మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే పైన చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించండి.



పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
శనివారం | మార్చి | 23 | 2024



# కార్తీక మాసంలో శ్రీశైలం సామూహిక గర్భాలయ అభిషేకాల నిలుపుదల..



ఇల కైలాసం శ్రీశైలంలో ఈనెల 14 నుండి డిసెంబరు 12 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి అయితే కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంటుందని ముందస్తు ఆలోచనతో దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్థం క్షేత్రానికి వచ్చే భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు వీలుగా కార్తీక మాస మంతా గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జునస్వామి ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా కార్తీకమాసంలో రద్దీ రోజుల్లో శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం కూడా పూర్తిగా నిలుపుదల చేశామని కార్తీక మాస మంతా సామూహిక, గర్భాలయా అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసామని చెప్పారు. అలానే కార్తీక శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజులలో స్పర్శ దర్శనాలు కూడా రద్దు చేసామన్నారు. శని, ఆది, సోమవారం అలానే రద్దీ రోజులలో భక్తులందరికి శ్రీ స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామన్నారు. అలానే కార్తీకమాసం సాధారణ రోజులలో స్పర్శ దర్శనానికి 4 విడతలుగా పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించేందుకు నిర్ణయించామని టికెట్స్ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచామని దేవస్థానం ఈవో పెద్దిరాజు నిర్ణయించారు. శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకమాసంలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలని తెలిపారు.

# అయోధ్య రామాలయ ప్రతిష్ట వేళ మరో అపూర్వ ఘట్టం..

రాఘవుడు కొలువు దీరనున్న అయోధ్య రామాలయ ప్రతిష్ట సందర్భంగా మరో అపూర్వ ఘట్టం జరగబోతోంది. రాముని అక్షింతలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాల తర్వాత దేశంలోని ప్రతి లోగిలికీ చేరబోతున్నాయి. విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాముడికి సమర్పించిన అక్షింతల్ని దేశవ్యాప్తంగా 5 లక్షల గ్రామాలకు పంపిణీ చెయ్యబోతోంది ట్రస్ట్. వీహెచ్‌పీ నేతృత్వంలో జరగబోతోంది ఈ కార్యక్రమం. హైందవ సమాజం కంటున్న సనాతన కల త్వరలోనే సాకారం కానుంది. అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదిపురుష్ రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వేళయింది.. భవ్య ముహూర్తం 22 జనవరి 2024గా నిర్ణయించారు.24 మెట్లు ఎక్కితే రామ మందిర ప్రాంగణం, అద్భుతమైన సింహద్వారం, మూడు అంతస్తుల్లో రాఘవుడు కొలువుండే గర్భగుడి.. ఎదురుగా వీర భక్త హనుమాన్ సన్నిధి . సూర్యోదయం వేళ భానుడి తొలి కిరణాలు రామచంద్రుడికి పాదాలు తాకేలా ఏర్పాటు ఇలా అయోధ్యపురి కోసం సర్వం సిద్ధమైంది. ఇక జగదాభిరాముడి కొలువుదీరడమే తరువాయి. జనవరి 22న రామయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకలో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా పాతిక వేల మంది హిందూ సంఘాల నేతలకు, మరో పాతిక వేల మంది సన్యాసులకు, ఇంకో పదివేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానాలు వెళు _న్నాయి.



# మీ ఇంట్లో తులసి మొక్క ఉందా..
# ఈ విషయాలు తెలుసుకోకపోతే అరిష్టమే.!

హింధూ సాంప్రాదాయం ప్రకారం ప్రతీ భారత స్త్రీలు ఇంట్లో తులసి మొక్కకు పూజలు చేస్తుంటారు. తులసి మొక్కను దేవతా స్వరూపంగా భావించి క్రమం తప్పకుండా దీపం వెలిగిస్తారు. అయితే.. తులసి మొక్క శ్రీ విష్ణువు, లక్ష్మీదేవి స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ మొక్కకు పూజలు చేయడం వల్ల లక్ష్మీదేవి, విష్ణువు అనుగ్రహం పొందుతారని పూర్వీకుల నమ్మకం. తులసి మొక్కకు పూజలు చేసేటప్పుడు పుణ్యమే కాకుండా.. ఈ మొక్క విషయంలో తెలియక చేసిన కొన్ని తప్పుల కారణంగా అరిష్టం కూడా వస్తుందట. అందుకే తులసి మొక్క గురించి పూర్తిగా తెలుసుకోవాలి. కొన్ని కొన్ని సార్లు తులసి మొక్క ఎండిపోతుంది. కొంతమంది ఏం చేస్తారంటే.. ఎండిన మొక్కను తీసేసి వెంటనే కొత్త మొక్కను నాటుతారు. అయితే.. అలా చేయకూడదట. ఎండిన మొక్కను తీయడానికి కూడా ఓ మంచి సమయం చూసుకొని తీయాలని పూర్వీకులు చెబుతున్నారు. అయితే.. తులసి మొక్కను గురువారం నాటడం మంచిదని చెబుతున్నారు పండితులు. గురువారం శ్రీహరికి ప్రీతి పాత్రమైన రోజుట. అందుకే గురువారం ఇంట్లో తులసి మొక్కని నాటితే విష్ణువు అనుగ్రహం లభిస్తుందట. ఇక మీ ఇంట్లో ఈశాన్యం, ఉత్తరం, తూర్పు దిశలలో తులసిని నాటవచ్చు. ఇక తులసి మొక్కని సోమ, బుధ, ఆది వారాల్లో అలాగే ఏకాదశి, సూర్య, చంద్ర గ్రహణాల రోజున అసలు నాటకూడదట. అంతే కాకుండా ఆ రోజుల్లో కనీసం తులసి మొక్కని ముట్టుకోకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆదివారం, బుధవారం తులసి మొక్కకి నీరు పోయకూడదు. అలాగే సూర్యాస్తమయం తర్వాత తులసి ఆకులను కోయకూడదు. అదే విధంగా ఎండిపోయిన తులసి మొక్కని ఇంట్లో ఉంచకూడదు. అది మీ జీవితంలో లేని సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి ఎండిపోయిన తులసి మొక్కని తీసేసి ప్రవహించే నీటిలో వేయాలని చెబుతున్నారు పూర్వీకులు. వీటితో పాటుగా.. తులసి మొక్క ఇంట్లో ఉండటం కారణంగా.. పూజలకు మాత్రమే కాకుండా సైంటిఫిక్‌గా కూడా ఇది ఎంతో మంచిదని రుజువైంది. దీని నుంచి వచ్చే గాలి, తులసి ఆకుల రసం మెడిషన్‌గా కూడా ఉపయోగపడుతోంది. కాబట్టి పూజల కోసం కాకపోయినా ఇంట్లో తులసి మొక్కను పెంచడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.




# సాక్స్ లేకుండా బూట్లు వేసుకోకూడదా..?

ఈ రోజుల్లో చిన్న పిల్లల దగ్గరి నుండి పెద్దవారి వరకు అందరూ బూట్లు ధరిస్తున్నారు. అందరూ మామూలుగా సాక్స్ వేసుకొని తరువాత షూస్ వేసుకుంటారు.అయితే ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అని ఎవరో ఒకరు ఏదో ఒకటి మొదలు పెడితే అది మంచిదా కాదా అని కాకుండా అందరూ దానినే ఫాలో అవుతున్నారు. ఇప్పుడు ఫ్యాషన్ గా ఎక్కువమంది సాక్స్ లేకుండా బూట్లు వేసుకుంటున్నారు కానీ ఇది మంచి పద్ధతి కాదు. దీని వలన మనకు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.మన పాదాలు సుమారు రోజుకు 300 %ఎశ్రీ% చెమటను విడుదల చేస్తాయి. అయితే మనం సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వలన పాదం దగ్గర ఉన్న చెమట షూ లోనే ఉండిపోతుంది. దీని వలన మన పాదాలు తేమ పెరుగుతుంది. దీని వలన బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయి. అదే సున్నితమైన చర్మం ఉన్నవారికైతే అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తే రక్తప్రసరణను సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. అలాగే కాళ్ళ మీద దద్దుర్లు, దురదలు వచ్చే అవకాశం ఉంది.నడిచేటప్పుడు ఏదైనా దెబ్బ తగిలినా సాక్స్ లేకపోతే డైరెక్ట్ గా షూస్ నుంచి కాలికి ఎక్కువగా తగులుతుంది. నడిచేటప్పుడు సాక్స్ లలో ఇసుక, దుమ్ము, చిన్న చిన్న రాళ్లు పడటం సహజం. సాక్స్ లేకపోతే వీటి వలన కాళ్లకు ఇబ్బంది కలుగుతుంది . బూట్లు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా సాక్స్ వేసుకోవాలి లేకపోతే పైన చెప్పిన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పిల్లలకు బూట్లు వేసేటప్పుడు కూడా తప్పనిసరిగా సాక్స్ వేయాలి. పిల్లలు టైట్ గా ఉన్నాయి అని వద్దు అని అన్నా, వాటిని లూజ్ చేసి వాళ్ళ ఆరోగ్య దృష్ట్యా తప్పనిసరిగా సాక్స్ వేయాలి.




# మీతో తాత్కాలిక బంధం మాత్రమే ఉన్నారని చెప్పే సంకేతాలివే..!



రిలేషన్ షిప్ లో అవతల వ్యక్తి తమతో చేస్తున్న పనుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల వారు మనతో చేస్తున్న రిలేషన్ ఎంత సీరియస్ అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా మీతో తాత్కాలిక బంధంతో వారు రిలేషన్ షిప్ లో ఉన్నారని చెప్పే 7 సంకేతాలు ఇవే. మొదటిది ఫ్యూచర్ గురించి సంభాషణ చేయరు. ఆరోగ్యకరమైన వాతావరణం ఉండదు. భాగస్వామితో పంచుకునే ఫ్యూచర్ గురించి సంభాషించడం అనేది ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కానీ అలాంటి సంభాషణలు లేకపోతే ఆ బంధం ఎప్పటికీ నిలబడదు. ఇంకా కమిట్మెంట్ లో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. వారు మీకు చెప్పిన మాటలు. చేస్తున్న పనులు ఇవన్నీ కూడా అంత కమిటెడ్ గా అనిపించవు. మిమ్మల్ని నెమ్మదిగా వారి జీవితంలోకి చేర్చుకునే ప్రయత్నం చేయకపోతే. వారు మిమ్మల్ని వారి కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు పరిచయం చేయడానికి సమయాన్ని వెచ్చించకపోతే ఏదో జరుగుతుందని గుర్తించాలి. ఆ ప్రయత్నం చేయకపోతే మాత్రం మీతో అతను సీరియస్ రిలేషన్ షిప్ లో లేరని అర్ధం చేసుకోవాలి. మీతో జీవితం పంచుకునే భాగస్వామి తమకు ఇష్టమైన సినిమాలు మిగతా విషయాల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. కానీ వారు మీ ఫోటోలను మీ విషయాలను పోస్ట్ చేయడానికి సాహసించరు.మీతో వారు ప్రవర్తిస్తున్న తీరు మీతో వారు అంత సీరియస్ రిలేషన్ షిప్ ఉండట్లేదని అర్ధమవుతుంది. అంతేకాదు వారు ఏం చేసినా సరే మీరు అంత సౌకర్యవంతంగా ఉండలేరు. ఏదో విషయంలో మిమ్మల్ని వారు ఇబ్బంది పెడుతుంటారు. మీ మధ్య సరైన సంభాషణలు ఉండవు. ఏదైన బంధం బలపడటానికి రిలేషన్ షిప్ స్ట్రాంగ్ అవడానికి సంభాషణలు చాలా అవసరం. అలాంటిది సభాషణలు లేకపోవడం అనేది దూరం అయ్యేందుకు మొదటి స్టెప్ అని చెప్పొచ్చు. కేవలం వాళ్లకు కన్వినెంట్ గా ఉండే పనులు ఆ టైం లోనే మీతో వారు క్లోజ్ గా ఉంటారు.

# నరక చతుర్ధశిని ఎప్పుడు జరుపుకుంటారు..




దీపావళి ముందు రోజు నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు. కొంతమంది ముఖ్యంగా ఉత్తరాదివారు ఛోటీ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజు వస్తుంది.నరక చతుర్దశిని కాళీ చౌదాస్ , నరక్ చౌదాస్ , రూప్ చౌదాస్ , చోటి దీపావళి అని కూడా పిలుస్తారు. పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం నరక చతుర్దశి నవంబర్ది 11వ తేదీ శనివారం జరుపుకోనున్నారు. హిందూ మతంలో నరక చతుర్దశికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నరక చతుర్దశి రోజున లక్ష్మీదేవి ఇంటికి వస్తుందని.. దీంతో ఇంట్లో దారిద్ర్యం తొలగిపోతుందని నమ్ముతారు. నెగెటివ్ ఎనర్జీ ప్రభావం తగ్గి ఇళ్లల్లో సానుకూలత వ్యాపిస్తుంది. నిజానికి నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక ఒక పురాణ కథ ఉంది. నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక అనేక పురాణ కథలు ఉన్నాయి. హిందూ విశ్వాసం ప్రకారం, ఈ రోజున విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామతో కలిసి నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. అనంతరం శ్రీకృష్ణుడు నరకాసురుని చెరసాలలో బంధించబడిన 16 వేల మంది స్త్రీలను, మునులను విడిపించాడు. తాము రాక్షసుడి పాలనలోని కష్టాలనుంచి విముక్తి పొందిన ఆనందంలో ప్రజలు నరక చతుర్థి జరుపుకునే సంప్రదాయం మొదలైంది. ప్రతి సంవత్సరం దీపావళి ముందు రోజుని నరక చతుర్దశిగా జరుపుకుంటారు. ఛోటీ దీపావళి లేదా నరక చతుర్దశి రోజున ఇళ్లలో దీపాలు వెలిగించే సంప్రదాయం ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున యమ ధర్మ రాజు పేరుతో దీపం వెలిగిస్తారు. ఈ రోజున యముడిని పూజించడం వల్ల అకాల మృత్యుభయం తొలగిపోయి సర్వ పాపాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతారు. జీవితంలోని కష్టాల నుండి విముక్తి పొందడానికి యముడి పేరుతో సాయంత్రం యమ దీపం వెలిగిస్తారు. అంతేకాకుండా ఇంటి తలుపులకు ఇరువైపులా దీపాలు వెలిగిస్తారు. ఈ రోజున యమ ధర్మ రాజు అనుగ్రహం కోసం ఇంట్లో దీపం వెలిగించి పూజించడం శుభప్రదంగా భావిస్తారు.

# ఈ రాశుల వారు అదృష్టవంతులా?

ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల, అక్కచెల్లెల బంధం, అనుబంధం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి ఒక్కరి జీవితంలో తోబుట్టువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. కొంత మంది జీవితంలో తోబుట్టువులతో బంధం బలంగా ఉంటుంది. మరికొందరు జీవితంలో తోబుట్టువుల మధ్య బంధం నీటిమీద తామరబొట్టులా ఉంటుంది. అయితే ఈ రాశులకు చెందిన వ్యక్తులు తమ తోబుట్టువులను చాలా ప్రేమిస్తారు. జీవితంలో ఒక స్పెషల్ పేజీ ఇచ్చి ప్రత్యేకంగా చూసుకుంటారు. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం..

మకర రాశి: ఈ రాశి వారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అంతే కాదు వీరు తమ తోడబుట్టిన వారిని ఎంతో ప్రేమగా చూస్తారు. అంతేకాదు వీరు తమ తోబుట్టువులు సురక్షితంగా, సంతోషంగా , క్షేమంగా ఉండేలా చూసుకుంటారు. అలా ఉన్నారని ఉన్నారని నిర్ధారించుకోవడానికి చాలా కష్టపడతారు. వృషభ రాశి: ఈ రాశి వారి విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందింది. వీరు తమ తోబుట్టువుల సంబంధాలను సీరియస్‌గా తీసుకుంటారు. మద్దతు, ఆచరణాత్మక సలహాలను తమ తోబుట్టువులను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.మిథున రాశి: ఈ రాశి వారు అద్భుతమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రసిద్ధి చెందారు. వీరు తమ తోబుట్టువులతో బలమైన బంధాన్ని కలిగి ఉంటారు. తమ సోదర సోదరీమణులతో మాట్లాడడానికి, వారితో ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.

తుల రాశి : ఈ రాశివారి సంబంధాల్లో సామరస్యాన్ని, సమతుల్యతను విలువైనదిగా భావిస్తారు. ఇది తమ తోబుట్టువుల బంధాలకు విస్తరించి వారిని కూడా చాలా విలువైన వారీగా భావిస్తారు. తమ మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి, కుటుంబంలో శాంతియుత, సహజ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తారు. కన్య రాశి: ఈ రాశి వారు చాలా శ్రద్ధాపరులు. వివరాలకు ప్రాధాన్యతనిస్తారు. తమ తోబుట్టువుల అవసరాలు, శ్రేయస్సుపై చాలా శ్రద్ధ చూపుతారు. కుటుంబంలో బాధ్యతాయుతంగా .. వ్యవస్థీకృతంగా కనిపిస్తారు.సింహ రాశి : ఈ వారు తమ తోబుట్టువుల పట్ల విధేయతను, రక్షణను కలిగి ఉంటారు. తన కుటుంబం గురించి గర్వపడుతూ ఉంటారు. అవసరం అయితే తన సోదరులు, సోదరీమణులను రక్షించడానికి తమ మద్దతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. ఈ రాశి వారి తోబుట్టువుల పట్ల శ్రద్ధ వహించే సహజ ధోరణిని కలిగి ఉన్నప్పటికీ.. వ్యక్తి గత వ్యక్తిత్వం మారుతుందని గుర్తుంచుకోవాలి. తోబుట్టువుల సంబంధాలు ప్రత్యేకమైనవి .. అయితే కొన్ని సార్లు అనేక అంశాలచే ప్రభావితమవుతాయి.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్


People's Motivation

# శరవేగంగా దేవర చిత్రం




టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర ఈ సినిమాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫోటోను పంచుకుంది.

# మిస్టర్ బచ్చన్ షూటింగ్ ప్రారంభం



మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆయన నటించిన చిత్రాలేమీ ఊహించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేదు. తాజాగా రాబోయే చిత్రంతో ఎలాగైనా హిట్ అందుకోవాలని కసిగా కసరత్తులు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన హరీష్ శంకర్ దర్శకత్వంలో 'మిస్టర్ బచ్చన్' సినిమా చేస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్ లక్నోలో షురూ అయిందని తెలుస్తోంది. త్వరలోనే రవితేజ సెట్స్‌లో జాయిన్ కాబోతున్నారు. లక్నోలో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారని సమాచారం. అలాగే ఈ షెడ్యూల్‌తో 50 శాతం సినిమా పూర్తి కాబోతుందని తెలుస్తోంది. రవితేజ ఇప్పటికే షూటింగ్ నుంచి విరామం తీసుకొని ఫ్యామిలీ వెకేషన్ కోసం యూఎస్ వెళ్లి తిరిగొచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే రవితేజ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ ఫ్యాన్స్‌ని అలరించారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. రవితేజ బిగ్‌బి అమితాబ్ బచ్చన్‌కు వీరాభిమాని అన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు మిస్టర్ బచ్చన్ టైటిల్ పెట్టడంతో సినిమాపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'మిస్టర్ బచ్చన్..నామ్ తో సునా హోగా' అని రవితేజ చెప్పిన డైలాగ్‌తో ఈ సినిమా గ్రాండ్‌గా లాంఛ అయింది. రవితేజ కథానుగుణంగా అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాష్ కొల్లా వర్క్ చేస్తున్నారు.

# నూతన దంపతుల ఒత్తిడి సమస్యలపై చిత్రం

కొత్తగా వివాహమైన దంపతులు ఎదుర్కొంటున్న సంతానోత్పత్తి, మానసిక ఒత్తిడి సమస్యలకు పరిష్కార మార్గం చూపే చిత్రంగా 'వెప్పం కులిర్ మళై' తెరకెక్కింది. 'కుట్రం కడిదల్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టరుగా జాతీయ అవార్డును అందుకున్న ఫాస్కల్ వేదముత్తు ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా మారారు. నిర్మాత ధీరవ్ ఇందులో హీరోగా నటించడమే కాకుండా, నిర్మాతగా వ్యవహరించారు. ఇస్మత్ బాను హీరోయిన్. సీనియర్ నటుడు ఎం.ఎస్. భాస్కర్ముఖ్య పాత్రను పోషించారు. ఈ సినిమా వివరాలను దర్శకుడు వెల్లడించారు. ఫాస్కల్ వేదముత్తుమాట్లాడుతూ... బాహ్య, సామాజిక అంశాలు మానసిక, శారీరక అస్థిరతకు దారి తీస్తాయనే అంశాన్ని ప్రధానంగా ఇందులో చూపించాం. ఈ మూవీ సింహభాగం మానవ సంబంధాలు, భావోద్వేగాలను అన్వేషించేలా సాగుతుంది. 'అసురన్' చిత్రంలో ఇస్మత్ బాను ఒక పాటలో కనిపించినప్పటికీ ఆమె నటన ద్వారా ప్రేక్షకుల్లో గుర్తింపు పొందారు. సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్ పాత్ర చాలా బాగా వచ్చింది. అత్తగారి పాత్రను నటి రమ పోషించారు. అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురానున్నామని తెలిపారు.



# ఒక్కరోజు మీ ఆయన్ను పంపరూ

**నెటిజన్ పోస్ట్‌కు కుదరదన్న జ్యోతిక**

18 ఏళ్ల క్రితం విడుదలైన 'నువ్వు నేను ప్రేమ'లో జంటగా నటించి ప్రేక్షకులను అలరించారు సూర్య, జ్యోతిక. ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రంలో వారు భార్యాభర్తలుగా కనిపించారు. ఇందులోని ఓ సన్నివేశంలో జ్యోతిక తన భర్తను.. ఒక్కరోజుపాటు ఆయన మాజీ ప్రియురాలు వద్దకు పంపిస్తుంది. ఈ సన్నివేశాన్ని గుర్తు చేస్తూ తాజాగా ఓ యువతి జ్యోతికకు పోస్ట్ పెట్టింది. 'సైతాన్' సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నారు నటి జ్యోతిక. చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ గురువారం ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. మేడమ్.. 'నువ్వు నేను ప్రేమ'లో మాదిరిగా సూర్యను ఒక్కరోజు నాకు అప్పుగా ఇస్తారా? ఎందుకంటే 15 ఏళ్ల నుంచి ఆయనకు నేను వీరాభిమానిని అని కామెంట్ పెట్టింది. అది కుదరదు అంటూ జ్యోతిక రిప్లై ఇచ్చారు. ఆమె నుంచి రిప్లై వచ్చేసరికి ఆ యువతి సంబరపడింది. ఓ మై గాడ్.. ఆయన ఎప్పటికీ మీవారే అని పేర్కొంది.

# లాజిక్‌లోకి వెళ్లకుండా నవ్వుకోవచ్చు

**ఓం భీమ్ బుష్' చిత్రం రివ్యూ**



శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన 'ఓం భీమ్ బుష్' చిత్రం కామెడీ ట్రాక్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీవిష్ణుకి తోడుగా కామెడీ గ్యాంగ్ ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ తోడు కావడం... ప్రచార చిత్రాలూ ఆసక్తిని రేకెత్తించచడంతో సినిమాపై మంచి అంచనాలే నెలకొన్నాయి. లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు బ్యాంగ్ బ్రదర్స్ క్రిష్ (శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి (ప్రియదర్శి), మ్యాడీ రేలంగి (రాహుల్ రామకృష్ణ). వీళ్లు చేసే పనులు భరించలేక తక్కువ సమయంలోనే ముగ్గురికీ డాక్టరేట్లు ఇచ్చి పంపించేస్తాడు కళాశాలలోని ప్రొఫెసర్. దాంతో భైరవపురం చేరుకుంటారు. యూనివర్సిటీ జీవితంలాగే ఆ ఊళ్లో కూడా జల్సాగా బతకాలని నిర్ణయించుకుని సైంటిస్టుల అవతారమెత్తుతారు. ఎ టు జెడ్ సర్వీసెస్ పేరుతో ఓ దుకాణం తెరిచి ఎలాంటి సమస్యలకైనా పరిష్కారం చూపిస్తామని ప్రచారం చేసుకుంటారు. కానీ ఈ ముగ్గురూ నిజమైన సైంటిస్టులు కాదని, ఊరి జనాల్ని బురిడీ కొట్టిస్తున్నారనే విషయం బయట పడుతుంది. దాంతో ఊరి సర్పంచ్ ఓ పరీక్ష పెడతాడు. సంపంగి మహల్‌లో ఉన్న నిధిని కనిపెట్టి తీసుకొస్తే నిజమైన సైంటిస్టులని నమ్ముతామని చెబుతాడు. దెయ్యం ఉన్న ఆ మహల్‌లోకి నిధి కోసం వెళ్లాక ఈ బ్యాంగ్ బ్రదర్స్‌కి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఇంతకీ ఆ మహల్‌లో ఉన్న సంపంగి దెయ్యం కథేమిటి? అసలు వాళ్లు నిధిని తీసుకొచ్చారా? తదితర విషయాలు తెరకెక్కించారు. నో లాజిక్ ఓన్లీ మేజిక్ అంటూ ఉపశీర్షికలో సూచించినట్టే లాజిక్‌తో సంబంధం లేకుండా కేవలం మేజిక్‌నే నమ్ముకుని తెరకెక్కించిన సినిమా ఇది. 'జాతిరత్నాలు' తరహాలో ముగ్గురు స్నేహితుల క్రేజీ ప్రయాణానికి.... హారర్ కామెడీతో కూడిన ఓ కాన్సెప్ట్‌ని జోడించి కథని అల్లుకున్నాడు దర్శకుడు. దెయ్యాలు, ఆత్మలు అంటేనే ఆ కథల్లో లాజిక్స్‌ని వెదక్కూడదు. దెయ్యం భయపెట్టిందా లేదా అనేది చూడాలంతే. లాజిక్స్ జోలికి వెళ్లకుండా పాత్రలతోపాటే ప్రయాణం చేస్తే మాత్రం బ్యాంగ్ బ్రదర్స్ అక్కడక్కడా కొన్ని నవ్వుల్ని పంచుతారు. సంపంగి దెయ్యం కూడా కొద్దిమేర భయపెట్టి థ్రిల్ చేస్తుంది. స్నేహితులైన బ్యాంగ్ బ్రదర్స్ కళాశాలలోకి చేరి ప్రొఫెసర్‌ని మాటలతో బురిడీ కొట్టించడం నుంచి కథ మొదలవుతుంది. ఆ కథ భైరవపురం చేరుకున్నాక, ఆ తర్వాత ఊళ్లో ఎ టు జెడ్ సర్వీసెస్ మొదలయ్యాక అసలు సిసలు హంగామాకి తెర లేస్తుంది. ముగ్గురూ చేసే క్రేజీ పనులు నవ్విస్తాయి. ద్వితీయార్థంలో కథంతా కూడా సంపంగి మహల్‌లోనే సాగుతుంది. అక్కడ దెయ్యం రాహుల్ రామకృష్ణనీ, ప్రియదర్శినీ భయపెట్టే సన్నివేశాల్లో పండిన హారర్, కామెడీ సినిమాపై ప్రభావం చూపిస్తుంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com